

# నవభూమి హైదరాబాద్

25 మే,2025 ఆదివారం|పేజిలు:8

www.epaper.navabhoomi.in


# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## ❑ సీఎం రేవంత్ రెడ్డి









**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 24:** తెలంగాణలో ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టాలనే కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఆడబిడ్డలకు మాట ఇస్తున్నా ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రకటించారు. శుక్రవారం జహీరాబాద్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఇంటికో ఉద్యోగంఅని చెప్పిన ఆయన తన ఇంట్లో మాత్రమే ఉద్యోగాలు ఇచ్చుకుని నిరుద్యోగ యువతను మోసం చేశారు అని మాజీ సీఎం కేసీఆర్ ఉద్దేశించి ప్రస్తావించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని చెప్పారు రేవంత్ రెడ్డి.

మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిది అని అన్నారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటాం.. ఇందిరమ్మ గుర్తొచ్చిన ప్రతీసారి మెదక్ గుర్తొస్తుంది అని గుర్తు చేశారు ముఖ్యమంత్రి. తన చివరి శ్వాస వరకు మెదక్ ఎంపీగా కొనసాగిన నాయకురాలు ఇందిరమ్మ ఆమెను కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో నిమ్జ్ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం, భూసేకరణను వేగవంతం చేశామని చెప్పారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ సంబంధించిన పనులు ఇక్కడ మొదలుపెడతారని చెప్పడానికి సంతోషిస్తున్నా అన్నారు. నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఈ వేదికగా ప్రకటిస్తున్నా గర్వంగా చెప్పారు సీఎం. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి ఇండ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగిస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నానని అన్నారు.

జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధిలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతాం. నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని నా దృష్టికి తీసుకొచ్చారు. నారాయణఖేడ్ కు సురేష్ షెట్కర్, సంజీవరెడ్డి రెండు కళ్లలంటివారు. నారాయణఖేడ్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రైతు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచాం.. భూమిలేని పేదలకూ భరోసా అందిస్తున్నాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం అని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులను అందించి వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టాలనే కార్యాచరణతో ముందుకెళు_తున్నాం. ఆడబిడ్డలకు మాట ఇస్తున్నా ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇంటికో ఉద్యోగంఅని చెప్పిన ఆయన తన ఇంట్లో మాత్రమే ఉద్యోగాలు ఇచ్చుకుని నిరుద్యోగ యువతను మోసం చేశారు అని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి పరోక్ష విమర్శలు చేశారు రేవంత్ రెడ్డి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుంటాం. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తాం. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకెళ్తాం స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి చేస్తున్నా.. శాసనసభకు రండి ప్రజా సమస్యలపై చర్చించండి మేం ఏదైనా తప్పులు చేస్తే సూచనలు ఇవ్వండి.. సరిదిద్దుకుంటాం మరోసారి చెప్పారు సీఎం. ముఖ్యమంత్రి అయ్యాక కూడా నేను ఏనాడు అహంభావం ప్రదర్శించలేదు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరినీ కలుస్తున్నా. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం ఇచ్చే వరకు నేను నిద్రపోయేది లేదు స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

శనివారం ఉదయం బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్ ద్వారా జహీరాబాద్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కొండా సురేఖ,సీఎం సలహాదారు వే నరేందర్ రెడ్డి చేరుకున్నారు. నియోజకవర్గంలో బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు, కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించారు సీఎం. రూ. 494.67 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. శ్రీ బసవేశ్వర మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...విశ్వగురు బసవేశ్వర మహారాజ్ విగ్రహావిష్కరణ ఒక స్ఫూర్తిని నింపుతోంది. బసవన్న స్ఫూర్తితో జనగణనలో కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ జోడో యాత్రలో స్పష్టం చేశారు. బసవేశ్వరుడు ఆనాడే సామాజిక న్యాయాన్ని అందించేందుకు కృషి చేశారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బసవన్న స్ఫూర్తితో అందరికీ సామాజిక న్యాయం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు సీఎం. ఝరాసంగం మండలం మచ్నూర్ లో కేంద్రీయ విద్యాలయంను ప్రారంభించడంతో పాటు పస్తాపూర్ లో సభావేదిక ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సభా ప్రాంగణం వద్ద స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించిన సీఎం, మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ

# జగద్గిరిగుట్ట ఎస్ఐ శంకర్



**కుత్బుల్లాపూర్ - మే 24:(నవభూమి ప్రతినిధి)** :లంచం తీసుకుంటూ ఓ ఎస్సై ఏసీబీకి పట్టుబడ్డ. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషనులో చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బల్కంపేటకి చెందిన హరి కమల్ బ్యాండ్ సిబ్బంది జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ శుభకార్యకానికి హాజరై బ్యాండ్ వాయించారు. కాగా శబ్ద కాలుష్యానికి పాలపడుతున్నారని ఆ బ్యాండ్ కు చెందిన వాహనాన్ని సామాగ్రిని సీజ్ చేసిన ఎస్సై శంకర్, ఆ వాహనాన్ని సామాగ్రిని తిరిగి ఇచ్చేందుకు 15 వేల రూపాయలు డిమాండ్ చేశాడు. ఆ మొత్తాన్ని జగద్గిరిగుట్టకు చెందిన నాగేందర్ ను మధ్యవర్తిగా పెట్టుకొని, ఆ మొత్తాన్ని తనకు ఇవ్వాలని బాధితులను కోరాడు. ఎస్సై వేధింపులు



తాళలేక, బాధితుడు ఏసీబీ కి ఫిర్యాదు చేయగా, ఎస్సై డిమాండ్ మేరకు ఈ రోజు ఉదయం బాధితుడు 15 వేల రూపాయల నగదును మధ్యవర్తి నాగేందర్ కు అందజేశారు. అతడు ఆ మొత్తాన్ని ఎస్సై కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతికి పాల్పడిన ఎస్సై శంకర్, అతనికి సహకరించిన నాగేందర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మియాపూర్‌లో భారీ

# "తిరంగా యాత్ర"

## ❑ ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 24:** ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం ప్రదర్శించిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ మియాపూర్ లో భారీ తిరంగా యాత్ర నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆధ్వర్యంలో మియాపూర్ శివాలయం నుండి మదీనాగూడలోని మైత్రీనగర్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం వరకు పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' కొనసాగింది. ఈ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తిని, సైనికుల పట్ల గౌరవాన్ని, ప్రజల ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ తిరంగా యాత్రలో సినీ నటుడు ఆర్ కె నాయడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు, రాష్ట్ర నాయకులు కొరదల నరేష్, బోయిని మహేష్ యాదవ్, సురభి రవీందర్ రావు, ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, బోయిని అనూష మహేష్ యాదవ్, గంగల రాధాకృష్ణ యాదవ్, కర్చర్ల ఎల్లేష్, మణిభూషణ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, కైతాపురం జితేందర్, ఇతర నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు

# ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – మే 24:(నవభూమి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

# మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం సహించేది లేదు: ఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – మే 24:(నవభూమిప్రతినిధి).** నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల లో అభివృద్ధి పనుల పురోగతి పై వివిధశాఖలఅధికారులతో కలిసి సమీక్ష సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని, ఆయా కాలనీలలో నెలకొన్నసమస్యలనుపరిష్కరించేందుకు చేపట్టవలసిన చర్యలను అధికారులు చేపట్టి అభివృద్ధి పనులను పూర్తిచేయాలని, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ కమీషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మెర్వో, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, విద్యాశాఖ లతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# బాలాజీ వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం

**ఎర్రుపాలెం, నవభూమి, మే 24:** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని బాలాజీ వృద్ధ ఆశ్రమంలో బనిగండ్లపాడు పిహెచ్సి ఆధ్వర్యంలో జమలాపురం పల్లె దవఖాన హెల్త్ అధికారి సిహెచ్ కుమారి, సిబ్బందిశనివారంవైద్యశిబిరంనిర్వహించారు. ఇందులో భాగంగా వృద్ధులకు బిపి,షుగర్,చెక్ చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుమారి మాట్లా డుతూ ఉప్పు అధికంగా వుండే ఆహార పదార్థలతగ్గించాలన్నారు

# రాష్ట్ర వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం తెలంగాణ రాష్ట్రం కార్పొరేషన్ కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ డిమాండ్







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 24**: శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఎస్ఎస్ సి విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డులు ఇవ్వడం జరుగుతుందని 8వ తేదీన బీర్ల సైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియం జేపీ మార్గం ఆదర్శనగర్ లో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎస్సి 2025 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మన వీర శైవ లింగాయత్ లింగ బలిజ విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ప్రతిభ పురస్కారాలు యువజన సంఘం ఆధ్వర్యంలో అవార్డులతో సత్కరించడం రాష్ట్ర సంఘం నిర్ణయించిందని ఆయన తెలిపారు గత 11 సంవత్సరాలుగా వీరశైవ లింగయ్య లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పెద్దలు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ రాష్ట్ర కమిటీ వివిధ ప్రముఖుల సమక్షంలో అవార్డులు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పెద్దబట్ల భరత్ కుమార్ కోరారు ఈనెల 29 లోపు తమ దరఖాస్తులను రాష్ట్ర వీరసేవ లింగాయత్ లింగ బలిజ సంఘం పేరణ అవార్డులు కోసం దరఖాస్తు పంపించుకోవాలని ఆయన కోరారు ఈ సమావేశంలో యువజన ప్రధాన కార్యదర్శి కడపల సోమేష్ కేంద్ర కమిటీ సభ్యులు శెట్టి శివకుమార్ రాష్ట్ర కోశాధికారి కర్లపల్లి రామప్ప అధ్యక్షులు పటోళ్ల శివకుమార్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆనందప్ప రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వనాథ మధుసూదన్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి రఘు యువజన విభాగం కోశాధికారి మహేష్ సమన్వయ కమిటీ శివకుమార్ పరమేష్ సంతోష్ సతీష్ రాకేష్ బసవరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా బ్రోచర్ ను ఆవిష్కరించారు అవార్డుల కార్యక్రమం ఎన్నో తేదీన ఆదివారం జూన్ ఉదయం 11 గంటల నుంచి ప్రతిభ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ హెడ్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎవరు హాజరుకాని భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలు

- **నామ్ కె వస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**
- **భాగ్యరెడ్డి వర్మ మహనీయుని అవమాన పరిచారని అభిమానుల ఆందోళన**
- **నేటి ఆధునిక సాంకేతిక కాలంలో కూడా కుల వివక్షత**



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మే 24 :** ఆది హిందూ సోషల్ లీగ్ వ్యవస్థాపకులు సంఘసంస్కర్త మాద రి భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను హైదరాబాద్ రవీందర్ భారతిలో మే 22 న శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు జరిగే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆది హిందూ సోషల్ లీగ్ సంయుక్తంగా జయంతి వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఆహ్వాన పత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి తో పాటు 16 మంది అతిథుల లిస్టును ఆహ్వాన పత్రంలో వేశారు . కానీ అత్యంత బాధాకరమైనది ఏమిటంటే. 16 మంది లిస్టులో ఒక్కరు కూడా హాజరు కాలేదు. అనేక సభలు సమావేశంలో పాల్గొంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు, అధికారులు హాజరు కావలసి ఉంది కానీ భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి వేడుకలకు ఒక్కరు కూడా హాజరు కాకపోవడంతో సమావేశంలో పాల్గొన్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ గంట చక్రపాణి స్వయంగా ఆందోళన వ్యక్తం చేశారు . గత ప్రభుత్వం నుండి జయంతి లను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది అయితే దక్కన్ పీఠభూమిలో తొలి తరం సంఘసంస్కర్తల్లో ముఖ్యమైన బాగిరెడ్డి విగ్రహాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయాలని డిమాండు గత 20 సంవత్సరాలుగా సాగుతుంది కానీ ఏ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదని సమావేశంలో పాల్గొన్న అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎందరికో అవకాశాలు కల్పిస్తున్న ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం భాగ్యరెడ్డి వర్మ సేవలను గుర్తించకపోవడం గమనించదగ్గ ఆ విషయం . హైదరాబాద్ నిజాం స్టేట్లో ఉర్దూ మీడియం సాగుతున్న రోజుల్లో కేవలం మహిళల కోసం తెలుగు మీడియం పాఠశాల నడిపిస్తున్న ఘనత భాగ్యరెడ్డి వర్మకే దక్కుతుంది . నేడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా పాఠశాలలో భాగ్యరెడ్డి వర్మ పేరు పెట్టాలని , ఆది హిందూ భవన్ పునర్నిర్మాణం కోసం చర్చలు జరగాలని , భాగ్యరెడ్డివర్మ జీవిత చరిత్రను ఇంకా విస్తృతంగా ప్రచారం చేయాలని దళిత సంఘాలు ప్రజలు మేధావులు సామాజికవేత్తలు కోరుకుంటున్నారు. ఒకరకంగా భాగ్యరెడ్డి వర్మ దళితులు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఎవరు హాజరు కాలేదని కూడా విమర్శలు వస్తున్నాయి . కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ శ్రీమతి జీవీ వెన్నెల , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్ , రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు అలేఖ్య పుంజాల , శాసనసభ్యులు జి వివేక్ వెంకటస్వామి , అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ గంటా చక్రపాణి , నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ పి విజయ రెడ్డి , లతోపాటు ఆది హిందూ సోషల్ సర్వీస్ సభ్యులు డాక్టర్ రాహుల్ అమూల్ శాస్త్రి , పి బాల నరసింహ , బి ఎన్ జ్ఞాన ప్రకాష్ , జి రేణుక , డి బాల నరసింహ, బి సత్యనారాయణ, లతా గౌతం , డాక్టర్ బి జి ఆర్ గన్ శ్యామ్ లు సమావేశంలో పాల్గొంటారని భారీ స్థాయిలో ఆహ్వాన పత్రాన్ని ముదిరించి ప్రచారం చేశారు . కానీ సమావేశానికి వచ్చినటువంటి ప్రేక్షకులు ఎవరు రాకపోవడంతో నిరాశ చెందారు . గత రెండు మూడు వారాల నుండి కుల వివక్ష పై జరుగుతున్న తెలంగాణ రాష్ట్రం తో పాటు సుప్రీంకోర్టు వరకు జరుగుతుంది. గోదావరి సరస్వతి పుష్కర నిర్వహణలో అక్కడి ప్రాంత పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ను అధికార కార్యక్రమాలకు పిలువకపోవడంతో దళిత సంఘాలు ఆందోళన చెందడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు సైతం ఫిర్యాదు చేశారు. అలాగే ప్రధాన చర్చల్లో దేశంలో అతిలోకదళం చేస్తున్న అంశం సుప్రీంకోర్టు న్యాయవాదిగా ప్రమాణం చేసిన తర్వాత తన సొంత రాష్ట్రమైనా మహారాష్ట్రకు అధికార పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆయన స్వయంగా ఆందోళన వ్యక్తం చేశారు. నేటి ఆధునిక కాలంలో కూడా వివక్ష జరుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . అడుగున ఇంకా కుల వ్యవస్థ జరగడం సమాజాభివృద్ధికి భంగం కల్పితమేనని మేధావులు చర్చిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెంపుకై అందరం కలిసికట్టుగా పని చేయాలి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 24:(నవభూమి ప్రతినిధి):**కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న .వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకై అవసరమైన అన్ని వసతులను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అవసరమైన విషయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా మేము, విద్యార్థుల తల్లిదండ్రులు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మండల విద్యాధికారి కృష్ణ, మండల్ రిసోర్స్ పర్సన్ రమేష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి చిప్ మహేశ్ గౌడ్ జన్మదిన రోజు జన్మదినోత్సవం అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణీ

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - మే 24:(నవభూమి ప్రతినిధి):**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా శ్రీ కృష్ణ నగర్ ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ,సాయి సహకార్ అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ప్రజా సేవలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు .రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింతకృషిచెయ్యాలని ఆకాంక్షించారు..సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వనికి మరింత బలం చేకూరిందని అన్నారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప,నర్సింహా రావు ఎటిఎం,డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి సాయి గౌడ్, పూర్ణచందర్, మురళి,వీరబాబు,బుచ్చి రెడ్డి,మోటే శ్రీనివాస్,షాకీర్, గోపాల్, గుమస్తా మధు, జంగిర్, రిజ్వాన్ గార్లతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్

## ఉగ్రవాదం మధ్య బంధాన్ని బహిర్గతం చేసింది: అమిత్ షా

- భారత భద్రతా విధానం ఇక స్వావలంబనతో, నిర్ణయాత్మకంగా మారింది
- ఆపరేషన్ సిందూర్: జాతీయ భద్రతలో కీలక మలుపు

**హైదరాబాద్, 24 మే (నవభూమి):** హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదానికి 'సానుభూతిపరుడు' కాకుండా 'రక్షకుడు'గా ఉన్నదని ధృవీకరించబడిందన్నారు. మే 8న ప్రారంభమైన ఈ ఆపరేషన్‌లో శత్రు భూభాగంలో తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం ద్వారా భారత దళాల ధైర్యం, నిఘా ఖచ్చితత్వం, మోడీ ప్రభుత్వ సంకల్పం స్పష్టమయ్యాయి. బీఎస్ఎఫ్ ఇన్వెస్టిచర్ వేడుకలో ఆయన మాట్లాడుతూ, "భారతదేశం ఇక కేవలం స్పందించదు, ప్రతీకారం తీసుకుంటుంది. ఇది ఉగ్రవాదంపై ఒక నిర్ణయాత్మక దశ," అని చెప్పారు.



గతంలో సర్జికల్ దాడులు, వైమానిక దాడులు, ఇప్పుడు ఆపరేషన్ సిందూర్‌యుద్ధ తత్వంలో వస్తున్న మార్పుని న వా చి న స్తు న్నా య ం ని వివరించారు. బీఎస్ఎఫ్ దళాలు ఎడారి వేడి, మంచు తుపానులు అన్నీ తట్టుకుని దేశాన్ని రక్షిస్తున్నందుకుగాను వారికి హోంమంత్రి ప్రాశంసలు అర్పించారు. బీఎస్ఎఫ్ తొలి డైరెక్టర్ జనరల్ రుస్తంజీ సేవలను స్మరించుకుంటూ, 25 బెటాలియన్ల నుంచి 192కి ఎదిగిన దళవృద్ధిని గుర్తు చేశారు. "భద్రత ముందు దేశం ముందు" అనే తత్వంతో, భారత్ భద్రతను ఇక బాహ్య ఒత్తిళ్లకే కాక, స్వచ్ఛందంగా నిర్వచించుకుంటుందని షా తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యంతోనే ఆధ్యాత్మిక మార్గం యోగ సాధన ద్వారానే సాధ్యం

**హైదరాబాద్, 24 మే (నవభూమి):**మానవుడికి కావలసినటువంటి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడం కోసం యోగ సాధన ప్రారంభించి నిరంతర సాధన తో ముందుకు వెళుతూ ఉంటే ఆధ్యాత్మిక మార్గంలో అద్భుతమైనటువంటి ఫలితాలను చూడడం జరుగుతుంది. ఆధ్యాత్మికంగా అంతర్ముఖ ప్రయాణం చేసి జీవన్ముక్తికి చేరుకోవాలని ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం తప్పనిసరి అవుతుంది ఆరోగ్యం లేకుండా అంతర్ముఖ ప్రయాణం జరగదు. అంతర్ముఖ ప్రయాణానికి బాహ్యాముఖమైనటువంటి ఆరోగ్యం తప్పనిసరి ఇటువంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి మనో నియంత్రణ, శారీరక శ్రమ శ్వాస క్రమబద్ధీకరణ చాలా అవసరం అప్పుడు మనిషికి ఆరోగ్యంతో పాటుగా అంతర్ముఖ ప్రయాణం జరుగుతుంది ఆ తరుణంలో అనేక ఆధ్యాత్మిక రహస్యాలను ఛేదించగలుగుతాడు. ఇటువంటి గొప్ప విద్య కేవలం మన భారతదేశానికి ఒక బహుమతి లాగా లభించింది. అందుకే ప్రపంచ దేశాల నుండి అందరూ ఇక్కడికి వచ్చి ఆధ్యాత్మిక సాధనం నేర్చుకొని వెళ్తారు. మరి మన దేశంలో ఉన్న మనము ఈ ప్రపంచంలోనే ఏ ఒక్క దేశంలో ఆధ్యాత్మిక నేర్చుకోవడానికి వెళ్ళాము కారణం అక్కడ లేకపోవడం అది ఒక నిధి మన



దగ్గర ఉండడం. అంతేకాదు ప్రపంచ దేశాల ఆధ్యాత్మిక ఏ సంస్థలు మన దేశంలో ఉండవు. కానీ మన భారతదేశం యొక్క ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రపంచమంతటా విస్తరించి ఉన్నాయి. అంటే మన భారతీయ ఆధ్యాత్మిక యోగ విద్య యొక్క గొప్పతనం ఏమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు ఈ భారతదేశంలో పుట్టి నేర్చుకొని సాధన చేసి అంతర్ముఖ ప్రయాణం చేయకపోతే ఈ జన్మకు అర్థము పరమార్థం ఉండదు. ఈ వాస్తవాన్ని గ్రహించి ఆధ్యాత్మిక మార్గంలో యోగసాధనలోకి ప్రవేశించాలని ప్రముఖ యోగ గురువు స్వధర్మయోగి యోగ సేవ రత్న అవార్డు గ్రహీత శ్రీ యోగీశ్వర్రెె లియజేశారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత

- రూ.8.34 కోట్ల డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన
- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 24:** డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యతగా పరిష్కారానికి కృషి చేస్తానని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీఓ కాలనీ, నల్లగండ్ల హుడా కాలనీలలో రూ.6.74 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ శంకుస్థాపన చేశారు. రూ.1.60 కోట్ల అంచనా వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో చేపట్టబోయే భూగర్భ మురుగునీటి పారుదల పైప్ లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, వి.గంగాధర్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి జలమండలి డీజీఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని శిల్ప వ్యాలీ, మాధవ హిల్స్ కాలనీలలో పైపులైను పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. డ్రైనేజీ నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో, అత్యవసరమైన చోట ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, బి.గోపాల్ యాదవ్, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్నరకపు వరివేసి సబ్సిడీ పొందండి

## యూనివర్సిటీ శాస్త్రవేత్తల సూచనలు




మేడ్చల్- 2మే :24(నవభూమి ప్రతినిధి):సన్న రకపు వరి వేసిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహాలను అందిస్తుందని, ముఖ్యంగా సన్న రకపు వరి వేసిన వారికి ప్రభుత్వం బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్వవిద్యాలయ సైంటిస్టులు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మేడ్చల్ మండలం కండ్లకోయ బండ మాదారం, ఎల్లంపేట, ఘనపూర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ వసంత, డాక్టర్ పుష్పవల్లి,, డాక్టర్ స్వర్ణలత డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి అర్చన, ఏ ఈ ఓ లు సుమిత, తేజస్విని లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. రైతులు కొన్న దానికి రసీదులు పొందాలన్నా రు.

# విషయ పరిజ్ఞానం ఆధునికతో ఉత్తమ ఫలితాలు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ - మే 24:(నవభూమి ప్రతినిధి):జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.విద్యా ప్రమాణాల పెంపుకై విషయ పరిజ్ఞానానికి, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని జోడించినట్లయితే విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసుకోకుండా అవసరమైన అన్ని వనరులను వినియోగించుకొని పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చేదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై, ప్రజా ప్రతినిధులమైన మాపై, విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల్ మండల విద్యాధికారి జెమిని కుమారి, మండల రిసోర్స్ పర్సన్ రమేష్, వివిధ పాఠశాలల హెచ్. ఎం.లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# రాత్రివేళ తప్పిపోయిన ఇద్దరు చిన్నారులు

- రెండు గంటల వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగించిన బాలానగర్ పోలీసులు
- కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు







కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) : రాత్రివేళ వేరువేరు ప్రాంతాల్లో కనిపించకుండా పోయిన ఇద్దరు చిన్నారులను కేవలం రెండు గంటల వ్యవధిలోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసులు చూపిన వేగం, స్పందన ప్రజల ప్రశంసలు పొందుతోంది. బాలానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం...చెరబండరాజునగర్‌కు చెందిన చిన్నారి తనుష్ (3) ఈ నెల 23వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో బాలానగర్ మెయిన్‌రోడ్డు వద్ద ఉన్న బీబీఆర్ ఆసుపత్రి దగ్గర ఒంటరిగా ఏడుస్తూ కనిపించాడు. బాలానగర్ పెట్రోలింగ్ కారు నెంబర్ 1 సిబ్బంది ఆ బాలుడిని గమనించి స్టేషన్‌కు తీసుకెళ్లారు. వెంటనే ఫోటో తీసి పరిసర ప్రాంతాల కాలనీ అసోసియేషన్ల వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశారు. ఈ సమాచారాన్ని చూసిన తల్లిదండ్రులు రాత్రి 11 గంటలకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. తనుష్‌ను చూసిన వెంటనే తల్లిదండ్రులు గుర్తించి, ఆనందాశ్చర్యాలకు లోనయ్యారు.

ఇక గిరినగర్‌కు చెందిన రావి రోహిత్ (10) అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. బాలుడి గల్లంతు విషయాన్ని తల్లిదండ్రులు బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మిస్సింగ్ కేసు నమోదు చేసి బాలుడి ఫోటోను చుట్టుపక్కల స్టేషన్‌లకు పంపారు. రాత్రి 10 గంటల సమయంలో జగద్గిరిగుట్ట పోలీసులకు బాలుడి ఫోటోతో సరిపోతున్న ఓ చిన్నారి కనిపించాడని సమాచారం అందింది. దీంతో బాలుడిని అక్కడి నుంచి తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇద్దరు చిన్నారుల గల్లంతుతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు లోనవుతుండగా...బాలానగర్ పోలీసులు చూపిన చొరవ, స్పందనతో చిన్నారులను సురక్షితంగా పొందగలిగారు. ఇలా రాత్రివేళ పిల్లలు తప్పిపోయినప్పుడు...వాళ్లు దొరుకుతారా? అని తల్లిదండ్రులు భయపడుతున్న సమయంలో...పోలీసులు చాకచక్యంగా స్పందించి వారి భయాన్ని తొలగించారు. మా పిల్లలను క్షేమంగా తిరిగి మాకు అందించిన పోలీసులను జీవితాంతం మర్చిపోలేము అంటూ కన్నీటి హర్షంతో తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లే వివరణ





హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 24: ఇండియా లో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీల నుండి మిస్ ఇంగ్లాండ్ 2025 %-% మిల్లా మాగీ వైదొలగిన విషయాలపై మిస్ వరల్డ్ సంస్థ స్పందించింది. ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్, సీఈఓజూలియా మోర్లే శనివారం స్పందించారు. ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మిస్ ఇంగ్లాండ్ మాగీ ఆరోపణలను ఖండించారు. ఈ నెల ప్రారంభంలో, మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ తన తల్లి, కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితి కారణంగా ఈ పోటీల నుంచి విరమించుకోవాలని సంస్థను కోరినట్లు ఆమె తెలిపారు. మిల్లా పరిస్థితిని అర్థం చేసుకొని జూలియా మోర్లే వెంటనే స్పందించి, ఆమె కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యతగా పరిగణించారు. తక్షణమే ఆమెను ఇంగ్లాండ్‌కు తిరిగి పంపే ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

మిస్ మిల్లా మిస్ వరల్డ్ పోటీల నుండి వైదొలిగిన తర్వాత, మిస్ ఇంగ్లాండ్ 1వ రన్నరప్ అయిన మిస్ షార్లెట్ గ్రాంట్ ఆమె ఇంగ్లాండ్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ముందుకొచ్చారని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. మిస్ షార్లెట్ బుధవారం ఇండియా కు చేరుకున్నారని, మిస్ వరల్డ్ సోదరభావంతో ఆమెను పోటీలలో పాల్గొనటకు అనుమతించడం జరిగిందని ఈ పోటీలలో ఆమె పాల్గొంటున్నారని ఆ ప్రకటనలో తెలిపారు.

ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై, కొన్ని యూకే మీడియా సంస్థలు మిల్లా మాగీ పోటీలలో ఎదుర్కొన్న అనుభవాలపై తప్పుడు, అపవాదకరమైన కథనాలను ప్రచురించినట్లు సంస్థకు తెలియడంతో ఆ ఆరోపణలను ఖండిస్తూ, ఆ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు.

మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ సమయంలో మిస్ మిల్లా మాగీ స్వయంగా వ్యక్తపరిచిన భావాలు, ఎడిట్ చేయని వీడియో క్లిప్ లను మిస్ వరల్డ్ సంస్థ విడుదల చేసింది. అందులో ఆమె ఆనందాన్ని, కృతజ్ఞతను, ఈ అనుభవాన్ని మెచ్చుకుంటూ మాట్లాడిన దృశ్యాలు కూడా ఉన్నాయి. తాజాగా ప్రచురితమైన తప్పుడు కథనాలు నిరాధారమైనవని, ఆ ఆరోపణలను ఖండిస్తూ జూలియా మోర్లే ఆ ప్రకటనలో వివరించారు.

మిస్ వరల్డ్ సంస్థ నిజాయితీ, గౌరవం, "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే విలువలకు నిబద్ధంగా పోటీలు కొనసాగుతున్నాయి. మీడియా సంస్థలు జర్నలిస్టిక్ విలువలు పాటిస్తూ, తప్పుడు సమాచారాన్ని ప్రచురించే ముందు తగు ఆధారాలతో, వివరణతో ధృవీకరించుకోవాలని జూలియా మోర్లే ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉంది: గుత్తా సీతయ్య

కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని జిల్లా తెలుగు దేశంనాయకులు గుత్తాసీతయ్యతెలిపారు. తెలుగుదేశంపార్టీ మండలకమిటీ సర్వ సభ్య సమావేశం మండల కార్యాలయం లోమండల కన్వీనర్ దోమందుల సామేలు అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికలపరిశీలకులు గుత్తాసీతయ్య హాజ రై మండలంలోనిఅన్ని గ్రామాల గ్రామశాఖ కమిటీలనుసమావేశంలో పరిచయంచేశా రు.రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి పార్టీ ఆదేశా లతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీఅభ్యర్థులను గెలిపిం చేందుకు కార్యకర్తలు పనిచేయాలన్నారు. మండలంలో పార్టీ కోసం ప్రతి కార్యకర్త పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో పార్టీ సత్తా చాటాలని కోరారు.అన్న నందమూరితారకరామారావు ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రంలో పురుడు పోసు కున్న తెలుగుదేశంపార్టీతెలంగాణ రాష్ట్రం లో ఎంతో పటిష్టమైన శక్తిగా ఇప్పటికీ ఉందని అన్నారు.సామేలు మాట్లాడుతూ పార్టీ పుట్టిన దగ్గరనుండిఇప్పటికీ తెలుగు దేశం కార్యకర్తలుగాఉండటంఎంతో సంతో షంగా ఉందనిఅన్నారు. పార్టీపూర్వ వైభ వం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారు.మండలం స్థాయిలో, జిల్లా స్థాయిలో పదవులు అనుభవించిన వారే పార్టీని విడిపోయారని కార్యకర్తలు ఇంకాబలంగా తెలుగుదేశంపార్టీకి ఉన్నార ని వారంతా స్థానికసంస్థల ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులను గెలిపిం చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# గాంధీభవన్లో పిసిసి అధ్యక్షుడు మహేశ్ గౌడ్ జన్మదిన వేడుకలు



**మేడ్చల్ - మే 24:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు గాంధీ భవన్ లో ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ హాజరై కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర రవాణ,బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కార్యక్రమం లో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్జకుంట నర్సింహా, ఎదులాబాద్ గ్రామ కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు బింగి రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# జీడిమెట్ల గ్రామంలో విద్యుత్ పోల్స్ వేయిస్తా: భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ - మే 24:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామ లో కరెంటు పోల్స్ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడంతో గ్రామ వాసులతో కాలిసి గ్రామం లో పర్యటించి గ్రామం లో ఉన్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, ఎశ్వంత్,వెంకు,శశి,సిద్దు,శివ,శ్యామ్,లక్ష్మణ్,శ్రీకాంత్,చంద్రశేఖర్,చిన్న,సోను, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఓ వ్యక్తిపై పెట్రోల్ బంక్ సిబ్బంది దాడి



**మేడ్చల్- మే 24:(నవభూమి ప్రతినిధి)-** కారులో గ్యాస్ నింపారా లేదా అని ప్రశ్నించినందుకు ఓ వ్యక్తిపై పెట్రోల్ బంక్ సిబ్బందితోపాటు వారి స్నేహితుడు దాడి చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దూలపల్లికి చెందిన రమేష్ (28) క్యాబ్ డ్రైవర్గాపనిచేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కండ్లకోయ ఆక్సిజన్ పార్క్ ఎదురుగా ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంకులో గ్యాస్ నింపించుకోవడానికి వచ్చాడు. కాగా తొందరపాటులో రూ.510తో గ్యాస్ నింపినది లేనిది చూసుకోకుండా అక్కడినుండి వెళ్ళిపోయాడు. కొద్ది దూరం వెళ్ళిన తర్వాత అనుమానం వచ్చి తిరిగి పెట్రోల్ బంక్ సిబ్బంది శివను గ్యాస్ కొట్టారా లేదా అని ప్రశ్నించాడు. దీంతో గ్యాస్ కొట్టామని ఆగ్రహం వ్యక్తంచేస్తూ శివతోపాటు వారి స్నేహితుడు బొదరి మణికంఠలు క్యాబ్ డ్రైవర్ రమేష్ పై దాడి చేశారు. కాగా ఇదే విషయమై బాధితుడు రమేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు

# కూకట్పల్లి అంకుర హాస్పిటల్లో దారుణం

- వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నిండు గర్భిణీ మృతి
- డాక్టర్ల నిర్లక్ష్యంపై ఆసుపత్రి ముందు బంధువుల నిరసన







**కూకట్ పల్లి, మే 24, (నవభూమి ప్రతినిధి) :** కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానంద నగర్లో ఉన్న అంకుర హాస్పిటల్లో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. డెలివరీ కోసం ఆసుపత్రికి వచ్చిన నిండు గర్భిణి పాలడుగుల సింధుజ (32) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ ఘటనతో బాధిత కుటుంబంలో తీవ్ర ఆవేదన చోటుచేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యమే తన భార్య మరణానికి కారణమని భర్త తిరుపతి తీవ్ర ఆరోపణలు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే%ొ% ఉమ్మడి వరంగల్కు చెందిన సింధుజ, తిరుపతి దంపతులు గత ఐదు సంవత్సరాలుగా పిల్లల కోసం కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అంకుర హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారు. ఈ మేరకు పిల్లల కోసం 16 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డెలివరీ నిమిత్తం శనివారం ఉదయం అంకుర హాస్పిటల్కి చేరిన సింధుజ, చికిత్స కోసం థియేటర్కి వెళ్లారు. అయితే అనంతరం ఆమె మృతదేహం బయటకు రావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు.



**హెల్త్ కండిషన్ బాగుండేది ఆపై ఇలా ఎందుకు జరిగింది ?**

వైద్యులే మాకు ఎప్పటికప్పుడు సింధుజ ఆరోగ్య వివరాలు తెలియజేస్తుండేవారు. ఆమె ఆరోగ్యం బాగానే ఉన్నప్పుడు, అలాంటి పరిస్థితిలో హఠాత్తుగా హార్ట్ ఎటాక్ వచ్చిందని అంటే ఎలా నమ్మాలి? అని భర్త తిరుపతి ప్రశ్నించారు. ఆసుపత్రి యాజమాన్యం నుంచి సరైన స్పందన లేకపోవడం మరింత బాధ కలిగిస్తోందన్నారు. నిర్లక్ష్య వైద్యం వల్లే ఈ మరణం జరిగింది అంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఆసుపత్రి వైద్యుల వైఖరిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని పోలీస్ లు తెలిపారు. మృతురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారుల తక్షణ జోక్యం అవసరం. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, సమాజం కోరుతోంది.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గ్యార శ్రీనివాస్

- సీనియర్ కాంగ్రెస్ నాయకులకు దళిత సేవారత్న అవార్డు గ్రహీత గ్యార శ్రీనివాస్ను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛమ్ అందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఖైరతాబాద్ మే 24 (నవభూమి ప్రతినిధి)-** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గ్యార శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత. తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినీ ఆటోగ్రాఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన అధికార నివాసంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు దళిత సేవారత్న అవార్డు గ్రహీత గ్యార శ్రీనివాస్ శాలువాతో సత్కరించి పూలకుచెంతో శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా గ్యార శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తూ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో కూడా మొక్కపోని ధైర్యంతో కాంగ్రెస్ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండి పార్టీని కాపాడిన చరిత్ర కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారే అని కొనియాడారు తన నియోజకవర్గమే కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ నియోజకవర్గం నుంచి వచ్చిన ఆపతి అని వచ్చినటువంటి పేదవారికి కాదనకుండా తనవంతుసహాయంచేస్తూగొప్పపేరుసంపాదించుకున్నారు ్లబట్టి కార్యకర్తలు ఎప్పటికీ మరవరని కాంగ్రెస్ పార్టీకి కోమటిరెడ్డి ఫ్యామిలీ కొండంత అండ అని తెలియజేశారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవ చేయుటకు ఇంకా అత్యున్నత పదవులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాదేశిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పుట్టల శైలజ, అడ్వకేట్ పారిజాత, మాజీ సర్పంచి చెవిటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం

**కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి:** కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్ కు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబిర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి శనివారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబిర్ పాషా మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు.

# హైదరాబాద్‌కు మరో 800 ఈవీ బస్సులు కేటాయించండి

## కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 24:** ఢిల్లీ: హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు (ఈవీ) కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీవల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫిట్టెడ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# దొరికిపోయిన మొబైల్ చోరుడు



**రాజేంద్రనగర్ నియోజకవర్గం నవభూమి ప్రతినిధి-** నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మొబైల్ దొంగ పట్టుబడ్డాడు వివరాలకు వెళ్తే మొబైల్ ను కొట్టేసి పరువులు తీస్తున్న దుండగుడు గుర్తుతెలియని వాహనం వచ్చి దుండగుణి ఢీకొట్టడంతో తన కాలికి చిన్న గాయం అవడంతో స్థానికులకు దొరికిపోయాడు ఒకటి నుంచి పది మొబైల్ ఫోన్లు తన దగ్గర ఉండడంతో ఆ ఫోన్లో ఫోన్లు పడగొట్టుకున్న వ్యక్తులు ఫోన్లు చేయడంతో స్థానికులు గమనించి ఫోన్ లిఫ్ట్ చేశారు అయితే ఈ మొబైల్ నాది ఎవరి దగ్గర ఉందని ప్రశ్నించారు విషయం తెలుసుకున్న స్థానికులు నార్సింగ్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు దుండగుని అదుపులోకి తీసుకొని విచారించారు

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కొలన్



**కుత్బుల్లాపూర్ - మే 24:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని 13, 14 డివిజన్లోని సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డి ఎం ఎం సి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ కలిసి పరిశీలించడం జరిగింది. సాధ్యమైనంత తొందరగా ఈ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి మున్సిపల్ సిబ్బందులు,కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్,ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా,13 అధ్యక్షులు లింగాల గంగాధర్,14 డివిజన్ అధ్యక్షులు మామిళ్ళపల్లి శ్రీనివాస్, 12 డివిజన్ అధ్యక్షులు కృష్ణంరాజు,వర్మ రాజు,14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, పంగా శ్రీనివాసరావు,నరసింహ యాదవ్,ఈశ్వర్ కిరణ్, శ్రీనివాస్ రాజు మీసాల రాజు దుర్గాప్రసాద్, కురమయ్య, రమ మెడిటేషన్ మాస్టర్) కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు, ఇతర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కావ్య సారీస్, జువెలర్స్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 24: మే** అందుబాటు ధరలలో వినియోగదారులకు అందించడమే మా లక్ష్యం ఎల్బీనగర్ పరిధిలోని విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ సమీపంలో కావ్య సారీస్ అండ్ జూ వెల్డర్స్ ఘనంగా ప్రారంభం జరిగింది ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేసి నూతనంగా ఏర్పడిన కావ్య సారీస్ మరియు జువెలర్స్ షాప్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు మన తెలంగాణలో సాంప్రదాయాలకు సంస్కృతికి ప్రసిద్ధి చెందిన పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నాయని మంచి డిజైన్లతో కస్టమర్లకు అందించే విధంగా ఉన్నాయని అన్నారు యాజమాన్యం వారు మాట్లాడుతూ 8999 సారీస్ పై గ్రామ్ గోల్డ్ ఉచితమని అన్నారు ఇది కేవలం మూడు రోజుల




వరకే ఉంటుందని తెలియజేశారు మాది ఇది రెండవ బ్రాంచ్ అని చక్కటి వెరైటీ డిజైన్లతో బంగారు ఆభరణాలపై రాయితీ ఇవ్వనున్నామని అలాగే వివిధ రకాల పట్టు చీరలపై డిస్కౌంట్ ఇస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు ఇది ఒక అందమైన వస్త్ర ప్రపంచం అని ఈ సందర్భంగా అన్నారు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయని ఈ సందర్భంగా అన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో గంగుల వీరారెడ్డి వనజ కావ్య రెడ్డి శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టీజేఎఫ్ రజతోత్సవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

- 31న హైదరాబాద్ జలవిహార్‌లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలి
- తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించింది
- స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో జర్నలిస్ట్ ఫోరం కీలక భూమిక పోషించింది

**కూకట్‌పల్లి, మే 24, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్ లు కోరారు. టీయూడబ్ల్యూజే కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రిక ఆవిష్కరణకు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే



ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి శనివారం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత,జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శనీశ్వరుడికి తైలాభిషేకం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామంలో ఉన్న శంకర్ రాజు ముగాబియ దేవాలయం చైర్మన్ ఆధ్వర్యంలో శనివారం రోజు త్రయోదశి సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనేశ్వరుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తైలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ శనేశ్వరుడు దేవుని ఆదరించడంతో



జీవితంలో సుఖసంతోషాలు కలుగుతాయని అదే విధంగా జీవన లో ప్రత్యేక కీర్తి ఐశ్వర్యంతో జీవితం ముందుకు సాగుతుంది అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు భారతదేశంలో హిందువులు ఎక్కువ ఉండడం మన ఒక అదృష్టమని ప్రతి ఒక్కరూ దేవాలయాల్లో పూజలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి దూడల వెంకటేష్ గౌడ్ మోహన్ నాయక్ బండి గోపాల్ యాదవ్ మహేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి తన్విరాజు పార్టీ నాయకుడు ఎ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలో భేటీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 24:** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన అంశాలు హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–ఫేజ్–లో మూడు కారిడార్లు ఉన్నాయి (69 కిమీ). ఫేజ్– ప్రాజెక్ట్‌ను రూ. 22,000 కోట్లతో నిర్మించారు. నగరంలోని ఇతర ప్రాంతాలకు మెట్రోను తక్షణం విస్తరించాల్సిన అవసరం ఉంది గత 10 ఏళ్లలో ఉన్న ప్రభుత్వం ఎలాంటి విస్తరణ చేపట్టలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఫేజ్– విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించింది. ఫేజ్–లో 5 కారిడార్లు ఉంటాయి మొత్తం 76.4 కి.మీ. ఇది కేంద్రం రాష్ట్రం కలిసి చేపట్టాల్సిన ప్రాజెక్ట్ (జేవీ ప్రాజెక్ట్) మొత్తం ఖర్చు: రూ. 24,269 కోట్లు.

కేంద్రం వాటా: 18% (రూ. 4,230 కోట్లు)

రాష్ట్రం వాటా: 30% (రూ. 7,313 కోట్లు)

రుణం: 48% (రూ. 11,693 కోట్లు)

2024 అక్టోబరులో చెన్నై మెట్రో ఫేజ్–కు (రూ. 63,246 కోట్లు), 2021, ఏప్రిల్‌లో బెంగళూరు మెట్రో ఫేజ్– (రూ. 14,788 కోట్లు), 2024, ఆగస్టులో బెంగళూర్ మెట్రో ఫేజ్–కు (రూ. 15,611 కోట్లు) ఆమోదం తెలిపారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్–కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం 2025, నవంబరు 4న కేంద్ర గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు సమర్పించింది. వాటిపై కేంద్రం కొన్ని స్పష్టీకరణలు కోరగా, వాటికి సమాధానాలు ఇచ్చాం.

హైదరాబాద్ మెట్రో ఫేజ్–%××%కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపండి... ప్రాంతీయ రింగ్ రోడ్ హైదరాబాద్ చుట్టూ రెండు జాతీయ రహదారులతో ప్రాంతీయ రింగు రోడ్డును (ఆర్ఆర్ఆర్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం: సంగారెడ్డి %–% నర్సాపూర్ %–% తూప్రాన్ %–% గజ్వేల్ %–% భువనగిరి %–% చౌటుప్పల్ (ఎన్‌హెచ్ 161) ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం: చౌటుప్పల్ %–% అమన్‌గల్ %–% షాద్‌నగర్ %–% సంగారెడ్డి (ఎన్‌హెచ్ 65) ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం: భూముల సేకరణకు 2022లో ప్రారంభమైంది. భూ సేకరణ వ్యయంలో రాష్ట్రం 50 శాతం భరిస్తోంది. 90% భూముల ప్రపోజల్స్ ఎన్ హెచ్ ఏ ఐ%×%కి పంపాం. ఎన్‌హెచ్‌ఏఐ టెండర్లు పిలిచింది. ఈ భాగానికి అవసరమైన ఆర్థిక కేబినెట్ ఆమోదం ఇవ్వండి.. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం: ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంతో పాటు ఈ భాగాన్ని ఏక కాలంలో చేపట్టాలి. ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ వృద్ధితో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పుడున్న ఓ ఆర్ ఆర్ రానున్న 5 సంవత్సరాల్లో సరిపోదు. ఇప్పటికే ఓఆర్ఆర్ పై రోజుకు లక్ష సీపీయూ ఉండి ఆర్ఆర్ ఆర్ ఉత్తర భాగం పూర్తయిన తర్వాత దక్షిణ భాగం నిర్మాణం చేపడితే భూ సేకరణ, నిర్మాణ వ్యయం భారీగా పెరిగే ప్రమాదం ఉంది.. అందువలన రెండు భాగాలను కలిపి ఒకేసారి పూర్తి చేస్తేనే సరైన ఉపయోగం ఉంటుంది.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

రింగ్ రైల్వే ప్రాజెక్ట్...

రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా 370 కిమీ పరిధిలో రైల్వే లైన్ ప్రతిపాదించాం. ఇది రాష్ట్రాభివృద్ధికి కొత్త దిశలో మార్గం చూపుతుంది. బందరు పోర్టు నుంచి హైదరాబాద్ డ్రైపోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు చేయండి. తెలంగాణ దేశంలో 35 శాతం ఔషధాలు ఉత్పత్తి చేస్తోంది. బందరుపోర్ట్ %–% డ్రైపోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవే సరకు రవాణా ఖర్చు తగ్గించడంతో పాటు ఎగుమతులకు దన్నుగా నిలుస్తుంది. ఈ మార్గం తయారీ రంగానికి ప్రోత్సాహకంగా ఉండడంతో పాటు నూతన ఉద్యోగాలను సృష్టిస్తుంది. సెమీకండక్టర్ రంగానికి మద్దతు ఇవ్వండి. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కు తెలంగాణ పూర్తి మద్దతు ఇస్తోంది. హైదరాబాద్‌లో వంటి ఆర్ డికేంద్రాలు ఉన్నాయి. పరిశ్రమలకు స్థలాలు, నైపుణ్యం గల మానవ వనరులు, మౌలిక సదుపాయాలు హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్నాయి. తెలంగాణ ఐ ఎస్ ఎం ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం తెలపండి. అది పెట్టుబడిదారులకు నమ్మకాన్ని కలిగించి ఉద్యోగాలు సృష్టిస్తుంది. 2030 నాటికి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో 500 బిలియన్ డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యానికి తోడ్పడుతుంది. రక్షణ రంగ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి... హైదరాబాద్‌లో ప్రభుత్వ, ప్రభుత్వ–ప్రైవేటు సంయుక్త భాగస్వామ్యంలో, ఎంఎస్‌ఎంఈల్లో ఉన్న రక్షణ రంగ ప్రాజెక్టులకు మద్దతు ఇవీవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో డి ఆర్ డి ఓ డిఫెన్స్ పి ఎస్ యులు ఉన్నత స్థాయిలో పని చేస్తున్నాయి. వాటి పరిధిలో 1,000కి పైగా ఎమ్మెస్ ఎం ఇలు %–% స్థానిక,







అంతర్జాతీయ డిఫెన్స్ సంస్థలకు విడి భాగాలు తయారు చేస్తున్నాయి. వంటి సంస్థలు హైదరాబాద్ పై ఆసక్తి చూపుతున్నాయి. రక్షణ రంగంలోని లకు కేంద్ర ఆర్డర్లు తక్షణ అవసరం. ఆమోదం తెలిపేందుకు ప్రత్యేకమైన వ్యవస్థ ఉండాలి. హైదరాబాద్ %–% బెంగళూరు డిఫెన్స్ కారిడార్ ప్రతిపాదన: యూపీ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కి ప్రోత్సాహం ఉంది, కానీ హైదరాబాద్‌కి లేదు. ఆయా రాష్ట్రాలతో సమానంగా తెలంగాణకు కేంద్రం మద్దతు ఇవ్వాలి. రక్షణ రంగ పరికరాల తయారీలో ముందున్న హైదరాబాద్‌లో డిఫెన్స్ ఎక్స్‌పో నిర్వహించాలి. పాలసీ మద్దతు: ఎమ్మెస్ ఎం ఈలకు ప్రోత్సాహకాలు, పీఎల్ఐ లాంటి మద్దతులు ఇవ్వాలి.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం ప్రాంగణంలో బోర్ వెల్ పనులు ప్రారంభం

### ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, మే 24, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి ఆల్విన్ కాలనీలోని శ్రీ బ్రమరంభా మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన బోర్‌వెల్ పనులను బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పాల్గొని ప్రారంభించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే , బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జి మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు డివిజన్ పరిధి ఆల్విన్ కాలనీలోని శ్రీ బ్రమరంభా మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, సమ్మా రెడ్డి, గోపాల్ రెడ్డి, సంబమూర్తి, ఎండి ఇస్మాయిల్, సాయి గౌడ్, తేజ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యమానికి సిద్ధమవుతున్న ప్రభుత్వ పెన్షనర్స్



**మేడిపల్లి, నవభూమి, మే 24–** అధిక పెన్షన్ కోసం దరఖాస్తులు చేసుకున్న పెన్షన్ ఉద్యోగుల దరఖాస్తులను రిజెక్ట్ చేయడంపై ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. పదవీ విరమ పొందిన ఉద్యోగులకు అధిక పెన్షన్ విధానాన్ని తీసుక వచ్చి అదుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అర్హత కలిగి పెన్షన్‌దారులు దరఖాస్తు చేసుకున్నారు. ఈపీఎఫ్ సూచించిన నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకున్న రిజెక్ట్ ఎందుకు చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. 2014 సెప్టెంబరు 1 చేరి సర్వీస్‌లో కొనసాగు తున్న ఉద్యోగులకు పెన్షన్ నిధి 1995 ప్రకారం అధిక పెన్షన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఈపీఎఫ్ కోరింది. ఈ విషయంలో పెన్షనర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు ఈ పీఎఫ్ తీరుపై మండిపడుతున్నారు. అధిక పెన్షన్ కోసం ఉద్యోగులు చేసుకున్న దరఖాస్తులో 22 వేల దరఖాస్తుల తిర్కరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోరువ చూపి రిజెక్ట్ చేసిన దరఖాస్తులను తిరిగి పరిశీలించాలని, అందరికి అధిక పెన్షన్‌ను వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ రంగ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జీ.టి. జీవన్ డిమాండ్ చేశారు.

అర్హులైన అందరికీ అధిక పెన్షన్ రాని యెడల తెలంగాణ ఈపీఎఫ్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు

## గ్రామపాలన అధికారుల నియామక పరీక్ష కేంద్రం వద్ద

# సెక్షన్-163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు

**ఖమ్మం క్రైం, నవభూమి, మే 24:** నగరంలోని స్వర్ణ భరత ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మే 25న ఆదివారం గ్రామపాలన అధికారుల (జీపీఓ) నియామక పరీక్షలో భాగంగా అర్హత కలిగిన మాజీ వీఆర్ఓ, వీఆర్ఏ లను నియమించటానికి సంబంధించి నిర్వహించే పరిక్షల సందర్భంగా ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నూతన వధువులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత నరేష్ రెడ్డి





**తిరుమలాయపాలెం నవభూమి మే 24-** మండల పరిధిలోనే రమణా తండాలో శనివారం జరిగిన రామావత్ స్వప్న మల్సూర్ ల వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు శ్రీనివాస్ ఉపేందర్ వీరన్న నగేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా సుబ్లేడ్ గ్రామంలో జరిగిన బోడ లక్ష్మి దేవల బాబు పెళ్లి వేడుకలలో నరేష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కాంక్షించారు అనంతరం వారికి నూతన వస్త్రాలను బహుకరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## 26న పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ

**తిరుమలాయపాలెం నవభూమి మే 24-** పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం సోమవారంనాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం తిరుమలాయ పాలెం నందు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ సీతారామరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు కావున రైతు సోదరులు పట్టా పాస్బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు తీసుకుని రావాలని ఆయన తెలిపారుఈ అవకాశాన్ని ఉపయోగించుకొనగలరు మండలానికి 250 క్వింటాళ్ల జిలుగులు, 150 క్వింటాళ్ల జనుము మరియు 5 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు వచ్చినాయి జిలుగుల ధర 30 కేజీల బస్తా 2137.50 రూపాయలు, జనుము 40 కేజీల బస్తా రూపాయలు 2510పిల్లి పెసలు 20 కేజీల బస్తా రూపాయలు 2055 మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారాంరెడ్డి తెలిపారు

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి: టిపిటిఎఫ్

**తిరుమలాయాపాలెం, నవభూమి మే 24:** ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. పిండిప్రోలు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని శనివారం సందర్శించిన ఆయన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగులో ఉన్న 5 డి ఎ (కరువు భత్యం) లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఆర్సి గడువు ముగిసి రెండు సంవత్సరాలు ముగుస్తున్న కొత్త పే స్కేల్స్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యా విధానాలను ప్రైవేట్ విద్యారంగంలో కూడా అమలు చేయాలని, వృత్యంతర శిక్షణ ఉపాధ్యాలందరికీ అవసరమేనని అన్నారు. బదిలీలు ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, పోస్టులు ఖాళీ ఉండి కూడా అర్హత కలిగి ఉన్న ఉపాధ్యాయులు ప్రమోషన్స్‌కు నోచుకోక ఉద్యోగ విరమణ చేస్తున్నారని అన్నారు. రిటైర్ అయిన ఉపాధ్యాయులకు కేవలం పెన్షన్ మాత్రమే పొందుతున్నారని, ఉద్యోగవిరమణ పొందిన తర్వాత రావలసిన సొమ్ము ప్రభుత్వం నుండి అందకపోవడం వల్ల తీవ్ర మానసిక వేదన గురవుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, జిల్లా కౌన్సిలర్ డి.వీరభద్రం, మండల శాఖ బాధ్యులు బి వీరబాబు, భద్రయ్య బి .రవికిషోర్, ప్రశాంత్, శరత్ బాబు, వసంత రాణి, సూక్యా, హరిలాల్, అరుణదేవి తదితరులు పాల్గొన్నారు



## కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్. సేవలు మరువలేనివి: కే ఏసురత్నం

**కుత్బుల్లాపూర్ – మే 24:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట శాఖ సిపిఐ ఆఫీస్ దగ్గర శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి అధ్యక్షతన ఫోటోకు దండలేసి 29వ వర్ధంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె ఏసు రత్నం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఉమా మహేష్ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కే స్వామి. మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు ఉద్యమకారులు కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ పేదల కోసం కార్మిక కర్షకులను ఏకం చేస్తూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వేనలేని పోరాటం చేసిన మహనీయులు గిరి ప్రసాద్ గారు అని అన్నారు. ఇలాంటి మహనీయుల వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వమే నిర్వహించి రాబోయే తరాలకు వాళ్ళు చేసిన సేవలను పాఠ్య పుస్తకాలలో చేర్చి సమాజానికి చేసిన మేలును యువతి యువకులకు గుర్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆనాటి నాయకులు మానవసేవే మాధవసేవ అనే విధంగా పనిచేస్తే, ఈ నాటి నాయకులు మనసేవ మన సంపద మన స్వార్థం,సొంత లాభాల కోసమే రాజకీయాల్లోకి వస్తున్నారని అన్నారు రోజుకో పార్టీ జెండాలు మోస్తూ కోట్లకు పరిగెత్తుతున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఇలాంటి బూజువ పార్టీలను బొంద పెట్టి స్వార్థ రాజకీయాలు లేని కమ్యూనిస్టులను ఎన్నుకుంటే



ప్రజల కోసం ప్రతినిత్యం పనిచేస్తారని అన్నారు అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి కలబడి కొట్లాడేది కమ్యూనిస్టులు ఒక్కరేనని, సిపిఐ కమ్యూనిస్టు వైపు యువతీ యువకులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున చేరాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చిగురు వెంకటేష్కుత్బుల్లాపూర్ మండల సహాయకార్యదర్శిలువి హరినాధరావు .చల్లపల్లి రాములు. ఆవుల కృష్ణ. నరసింహారెడ్డి. జానకిరాములు. నారాయణ గౌడ్ శంకర్ జంబు ఇమామ్ భాయ్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో జోడెడ్లలా సంక్షేమం...!

- నిర్ణీత గడువు లోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తిరుమలాయపాలెం నవభూమి మే 25-** కాంగ్రెస్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం కూసుమంచి మండలాల్లో శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 3.75 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు 27 కోట్ల అంచనా విలువతో రెండు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచు పనులు, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 3.15 కోట్లతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులకు, చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు 2.80 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట–అశ్వరావుపేట రోడ్డు నందు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, కూసుమంచి మండల ఇన్ చార్జి తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ పార్టీ నాయకులు కే మోహన్ రావు చిమ్లు జడల నగేష్ అజ్మేరా బాలాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

